పత్రికాప్రకటన కాకినాడ ఏప్రిల్ 16, 2018.

జిల్లాలో ఏజెన్సీ మండలాలలో రోడ్ల పనులకు అటవీ శాఖ అనుమతులు వెంటనే జారీ చేయాలని కలెక్టరు కార్తికేయ మిశ్రా సూచించారు. సోమవారంనాడు కాకినాడ కలెక్టరేట్‌లో రంపచోడవరం, చింతూరు ఐటిడిఏ పరిధిలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపడుతున్న పనులకు అటవీశాఖ అనుమతులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీలో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ, పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ విభాగాల ద్వారా చేపడుతున్న రోడ్లకు అటవీశాఖ అనుమతులు జారీ చేయవలసి ఉందని ఈ మేరకు ఐటిడిఏ పిఓ మరియు అటవీశాఖ అధికారులు పరిశీలించి అనుమతులు జారీ చేయాలన్నారు. దీనికోసం అవసరమైన డిజిపిఎస్ సర్వేను కూడా సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఐటిడిఏ రంపచోడవరం పరిధిలో 80 రోడ్లకు అటవీశాఖ అనుమతులు జారీ చేయవలసి ఉండగా ఇప్పటికే 27 అనుమతులు జారీ చేయడం జరిగిందని మిగిలిన వాటిలో 14 రోడ్లకు అనుమతులు జారీచేసిన చోట రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలన్నారు. ఈ రోడ్డ పనులలో భాగంగా కల్వర్టుల నిర్మాణాన్ని కూడా పటిష్టంగా చేపట్టాలన్నారు. అదే విధంగా రోడ్ల నిర్మాణంలో నాణ్యతాప్రమాణాలు కలిగి ఉండాలని, ఈ రోడ్లను ఎప్పటికప్పుడు రోడ్ల నిర్మాణాలను ఐటిడిఏ పిఓ తనిఖీ చేయాలన్నారు. ఈ సమావేశంలో రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి నిషాంత్ కుమార్, సబ్ కలెక్టర్ వి.వినోద్ కుమార్, ఇన్‌చార్జి జిల్లా అటవీశాఖాధికారి కొండలరావు, ఆర్ అండ్ బి ఎస్.ఇ సిఎస్ఎన్ మూర్తి, సబ్ డిఎఫ్ఓ సామ్యూల్, ట్రైబుల్ వెల్ఫేర్ ఇఇ పి.కె.నాగేశ్వరరావు, పంచాయితీరాజ్ ఇఇ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)